أَنْ يَكُوْنَ اللهُ تَعَالَى قَدْ تَوَفَّاهُ. قَالَ: فَجِئْتُ أَنْظُرُ فَرَفَعَ رَأْسَهُ. فَقَالَ: "مَا لَكَ؟ "فَذَكَرْتُ لَهُ ذٰلِكَ. قَالَ: فَقَالَ: "إِنَّ جِبْرِيْلَ عَلَيْهِ السَّلَامُ قَالَ لِيْ: "أَلَا أُبَشِّرُكَ أَنَّ اللهَ عَزَّ وَجَلَّ يَقُوْلُ لَكَ مَنْ صَلَّى عَلَيْكَ صَلَاةً صَلَّيْتُ عَلَيْهِ. وَمَنْ سَلَّمَ عَلَيْكَ سَلَّمْتُ عَلَيْهِ". رَوَاهُ أَحْمَدُ .

937. (19) [1/295-ప్రామాణికం]

'అబ్దుర్రహ్మాన్ బిన్ 'ఔఫ్ (ర) కథనం: ప్రవక్త (స) ఇంటి నుండి బయలుదేరి ఒక ఖర్జూరపు తోటలోకి వెళ్ళారు. అక్కడ నమా'జు చదివారు. దీర్ఘంగా సజ్దా చేశారు. చివరికి నేను ప్రవక్త (స) మరణించారేమోనని భయపడ్డాను. దగ్గరకు వచ్చి చూశాను. ప్రవక్త (స) తలఎత్తారు. ఏమైంది,' అని అన్నారు. దానికి నేను తమరు ఇంత దీర్ఘంగా సజ్దా చేశారు. తమరు మరణించారేమోనని నేను ఆందోళన చెందాను. అందు వల్లే దగ్గరకు వచ్చాను.' అప్పుడు ప్రవక్త (స), ఇప్పు డిప్పుడే జిబ్రీల్(అ) నా వద్దకు వచ్చారు. ఒక శుభవార్త వినిపించనా, అల్లాహ్ (త) మీపై దరూద్ పంపిన వ్యక్తిపై నేను దరూద్ పంపుతాను, అదేవిధంగా మీపై సలామ్ పంపిన వ్యక్తిపై నేను సలామ్ పంపుతాను," అని ఆదేశించాడు. (అ'హ్మద్)

٩٣٨ – [ ٢٠ ] ( ضعيف ) (٢٩٦/١)

وَعَنْ عُمَرَ بْنِ الْخَطَّابِ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: إِنَّ الدُّعَاءَ مَوْقُوْفٌ بَيْنَ السَّمَاءِ وَالْأَرْضِ لَا يَصْعَدُ مِنْهُ شَيْءٌ حَتَّى تُصَلِّيْ عَلَى نَبِيِّكَ. رَوَاهُ التِّرْمِذِيُّ .

938. (20) [1/296-బలహీనం]

'ఉమర్ (ర) కథనం: మీరు మీ ప్రవక్తపై దరూద్ పంపనంత వరకు మీ దు'ఆ ఆకాశంపై ఎక్కకుండా భూమ్యాకాశాల మధ్య వ్రేలాడుతూ ఉంటుంది.[162] (తిర్మిజి')

=====

## ١٧- بَابُ الدُّعَاءِ فِيْ التَّشَهُّدِ

## 17. తషహ్హుద్ లో దు'ఆలు

అంటే అత్తహియ్యాతు మరియు దరూద్ తర్వాత సలామ్ పలకడానికి ముందు కొన్ని ప్రత్యేక దు'ఆలు పఠించాలి.

### اَلْفَصْلُ الْأَوَّلُ మొదటి విభాగం

٩٣٩ – [ ١ ] ( متفق عليه ) (٢٩٧/١)

عَنْ عَائِشَةَ قَالَتْ: كَانَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم يَدْعُوْ فِيْ الصَّلَاةِ يَقُوْلُ: "اَللّٰهُمَّ إِنِّيْ أَعُوْذُ بِكَ مِنْ عَذَابِ الْقَبْرِ وَأَعُوْذُ بِكَ مِنْ فِتْنَةِ الْمَسِيْحِ الدَّجَّالِ وَأَعُوْذُ بِكَ مِنْ فِتْنَةِ الْمَحْيَا وَفِتْنَةِ الْمَمَاتِ اللّٰهُمَّ إِنِّيْ أَعُوْذُ بِكَ مِنَ الْمَأْثَمِ وَالْمَغْرَمِ". فَقَالَ لَهُ قَائِلٌ مَا أَكْثَرَ مَا تَسْتَعِيْذُ مِنَ الْمَغْرَمِ يَا رَسُوْلَ اللهِ. فَقَالَ: "إِن الرَّجُلَ إِذَا غَرِمَ حَدَّثَ فَكَذَبَ وَوَعَدَ فَأَخْلَفَ".

939. (1) [1/297-ఏకీభవితం]

'ఆయి'షహ్ (ర) కథనం: ప్రవక్త (స) నమా'జులో తషహ్హుద్ తర్వాత ఈ దు'ఆ పఠించేవారు: "అల్లాహుమ్మ ఇన్నీ అ'ఊజు'బిక మిన్ అజా'బిల్ ఖబ్ రి వఅ'ఊజు'బిక మిన్ ఫిత్‌నతిల్ మసీ'హిద్దజ్జాల్, వఅ'ఊజు' బిక మిన్ ఫిత్‌నతిల్ మ'హ్‌యా వఫిత్ నతిల్ మమాతి అల్లాహుమ్మ ఇన్నీ అ'ఊజు'బిక మినల్ మాస'మి వమినల్ మ'గ్‌రమి."-'ఓ అల్లాహ్! సమాధి శిక్ష నుండి నేను నీ శరణు కోరుతున్నాను. మరియు దజ్జాల్ ఉపద్రవం నుండి నేను నీ శరణు కోరుతున్నాను. ఇంకా జీవన్మరణాల ఉపద్రవాల నుండి నేను నీ శరణు కోరుతున్నాను. ఓ అల్లాహ్! పాపాల నుండి, రుణం నుండి నేను నీ శరణు కోరుతున్నాను.'

అది విని ఒక వ్యక్తి ఆశ్చర్యం వ్యక్తం చేస్తూ, 'తమరు రుణం నుండి చాలా అధికంగా అల్లాహ్‌ను శరణు కోరుతుంటారు,' అని అన్నాడు. దానికి ప్రవక్త (స), 'మనిషి రుణభారానికి గురైతే అసత్యం పలుకుతాడు, వాగ్దానం చేస్తే వాగ్దాన భంగం చేస్తాడు,' అని సమాధానం ఇచ్చారు. (బు'ఖారీ, ముస్లిమ్)

٩٤٠ – [ ٢ ] ( صحيح ) (٢٩٧/١)

وَعَنْ أَبِيْ هُرَيْرَةَ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "إِذَا فَرَغَ أَحْدُكُمْ مِنَ التَّشَهُّدِ الْآخِرِ فَلْيَتَعَوَّذُ بِاللهِ مِنْ أَرْبَعٍ مِنْ عَذَابِ جَهَنَّمَ وَمِنْ عَذَابِ الْقَبْرِ وَمِنْ فِتْنَةِ الْمَحْيَا وَالْمَمَاتِ وَمِنْ شَرِّ الْمَسِيْحِ الدَّجَّالِ". رَوَاهُ مُسْلِمٌ .

940. (2) [1/297-దృఢం]

అబూ హురైరహ్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం: 'మీరు చివరి తషహ్హుద్ పఠించిన తర్వాత నాలుగు విషయాల నుండి శరణు కోరాలి: 1. నరకశిక్ష నుండి,

---

162) వివరణ-938: అంటే ప్రవక్త (స)పై దరూద్ పంపనంత వరకు దు'ఆ స్వీకరించబడదు. ఇది 'ఉమర్ (ర) వాక్కు. అయితే ఇతర 'హదీసు'లు కూడా దీన్ని సమర్థిస్తున్నాయి.

2. సమాధి శిక్ష నుండి, 3. జీవన్మరణాల ఉపద్రవాల నుండి, 4. మసీహ్ దజ్జాల్ చెడునుండి.' (ముస్లిమ్ )

٩٤١ – [ ٣ ] ( صحيح ) (٢٩٧/١)

وَعَنِ ابْنِ عَبَّاسٍ رَضِيَ اللهُ عَنْهُمَا: أَنَّ النَّبِيَّ صَلَى اللهُ عَلَيْهِ وَسلم كَانَ يُعَلِّمُهُمْ هَذَا الدُّعَاءِ كَمَا يُعَلِّمُهُمُ السُّوْرَةَ مِنَ الْقُرْآنِ يَقُوْلُ: قُوْلُوْا "اَللّٰهُمَّ إِنِّيْ أَعُوْذُ بِكَ مِنْ عَذَابِ جَهَنَّمَ وَأَعُوْذُ بِكَ مِنْ عَذَابِ الْقَبْرِ وَأَعُوْذُ بِكَ مِنْ فِتْنَةِ الْمَسِيْحِ الدَّجَالِ وَأَعُوْذُ بِكَ مِنْ فِتْنَةِ الْمَحْيَا وَالْمَمَاتِ". رَوَاهُ مُسْلِمٌ .

941. (3) [1/297-దృఢం]

ఇబ్నె 'అబ్బాస్ (ర) కథనం: ప్రవక్త (స) ఈ దు'ఆను ఖుర్ఆన్ సూరహ్ నేర్పించినట్టు నేర్పించేవారు. "అల్లాహుమ్మ ఇన్నీ అఊజు'బిక మిన్ అజా'బి జ'హన్నమ వ అఊజు'బిక మిన్ అజా'బిల్ ఖబ్రి వ అవూజు'బిక మిన్ ఫిత్నతిల్ మసీ'హి ద్దజ్జాల్, వ అఊ'జుబిక మిన్ ఫిత్నతిల్ మహ్యా వల్ మమాతి." - 'ఓ అల్లాహ్! నరకశిక్ష నుండి నేను నీ శరణు కోరుతున్నాను. ఇంకా సమాధి శిక్ష నుండి నేను నీ శరణు కోరుతున్నాను. ఇంకా మసీ'హుద్దజ్జాల్ ఉపద్రవాల నుండి నీ శరణు కోరుతున్నాను, ఇంకా జీవన్మ రణాల కల్లోలాల నుండి నేను నీ శరణు కోరుతున్నాను.' (ముస్లిమ్)

٩٤٢ – [ ٤ ] ( متفق عليه ) (٢٩٧/١)

وَعَنْ أَبِيْ بَكْرٍ اَلصِّدِّيْقِ رَضِيَ اللهُ عَنْهُ أَنَّهُ قَالَ: قُلْتُ: يَا رَسُوْلَ اللهِ عَلِّمْنِيْ دُعَاءً أَدْعُوْ بِهِ فِيْ صَلَاتِيْ. قَالَ: قُلْ "اَللّٰهُمَّ إِنِّيْ ظَلَمْتُ نَفْسِيْ ظُلْمًا كَثِيْرًا وَلَا يَغْفِرُ الذُّنُوْبَ إِلَّا أَنْتَ فَاغْفِرْ لِيْ مَغْفِرَةً مِّنْ عِنْدَكَ وَارْحَمْنِيْ إِنَّكَ أَنْتَ الْغَفُوْرُ الرَّحِيْم".

942. (4) [1/297-ఏకీభవితం]

అబూ బకర్ (ర) కథనం: నేను ఓ ప్రవక్తా! నమా'జు లో చదవడానికి ఏదైనా దు'ఆ నేర్పండి అని విన్నవించుకున్నాను. దానికి ప్రవక్త (స), 'ఈ దు'ఆను పఠిస్తూ ఉండు,' అని అన్నారు: "అల్లాహుమ్మ ఇన్నీ 'జలమ్తు నఫ్సీ 'జుల్మన్ కసీ'రన్ వలా య'గ్ఫిరు'జ్జునూబ ఇల్లా అన్త, ఫ'గ్ఫిర్ లీ మ'గ్ఫిరతన్ మిన్'ఇన్దిక, వర్'హమ్నీ ఇన్నక అనతల్ 'గఫూరుర్రహీమ్.''- 'ఓ అల్లాహ్! నాకు నేను చాలా అన్యాయం చేసుకున్నాను. నీవు తప్ప పాపాలను క్షమించే వారెవరూ లేరు. మరి నీవు ప్రత్యేక క్షమాపణతో నన్ను క్షమించు మరియు కరుణించు, ఎందుకంటే నిస్సందేహంగా నీవే క్షమించేవాడవూ, కరుణించే వాడవూను.' (బు'ఖారీ, ముస్లిమ్)

٩٤٣ – [ ٥ ] ( صحيح ) (٢٩٨/١)

وَعَنْ عَامِرِ بْنِ سَعْدٍ عَنْ أَبِيْهِ قَالَ: كُنْتُ أَرَى رَسُوْلَ اللهِ صلى الله عليه وسلم يُسَلِّمُ عَنْ يَمِيْنِهِ وَعَنْ يَسَارِهِ حَتَّى أَرَى بَيَاضَ خَدِّهِ. رَوَاهُ مُسْلِمٌ .

943. (5) [1/298-దృఢం]

'ఆమిర్ బిన్ స'అద్ (ర) తన తండ్రి ద్వారా కథనం: ప్రవక్త (స)ను కుడి ప్రక్క, ఎడమ ప్రక్క సలామ్ పలుకుతూ ఉండగా చూశాను. చివరికి ఆయన బుగ్గల తెల్లదనాన్ని కూడా చూశాను.[163] (ముస్లిమ్)

٩٤٤ – [ ٦ ] ( صحيح ) (٢٩٨/١)

وَعَنْ سَمُرَةَ بْنِ جُنْدُبٍ قَالَ: كَانَ رَسُوْلُ اللهِ صلَّى الله عليه وسلم إِذَا صَلَّى صَلَاةً أَقْبَلَ عَلَيْنَا بِوَجْهِهِ. رَوَاهُ الْبُخَارِيُّ .

944. (6) [1/298-దృఢం]

సమురహ్ బిన్ జున్దుబ్ (ర) కథనం: ప్రవక్త (స) నమా'జు ముగిసిన పిదప మా వైపు తిరిగి కూర్చునే వారు. (బు'ఖారీ)

٩٤٥ – [ ٧ ] ( صحيح ) (٢٩٨/١)

وَعَنْ أَنَسٍ قَالَ: كَانَ النَّبِيُّ صلى الله عليه وسلم يَنْصَرِفُ عَنْ يَمِيْنِهِ. رَوَاهُ مُسْلِمٌ .

945. (7) [1/298-దృఢం]

అనస్ (ర) కథనం: ప్రవక్త (స) నమా'జు ముగిసిన పిదప కుడివైపు తిరిగేవారు. (ముస్లిమ్)

٩٤٦ – [ ٨ ] ( متفق عليه ) (٢٩٨/١)

وَعَنْ عَبْدِاللهِ بْنِ مَسْعُوْدٍ قَالَ: لَا يَجْعَلُ أَحَدُكُمْ لِلشَّيْطَانِ شَيْئًا مِّنْ صَلَاتِهِ يَرَى أَنَّ حَقًّا عَلَيْهِ أَنْ لَا يَنْصَرِفَ إِلَّا عَنْ يَمِيْنِهِ لَقَدْ رَأَيْتُ رَسُوْلَ اللهِ صلى الله عليه وسلم كَثِيْرًا يَّنْصَرِفُ عَنْ يَسَارِهِ.

946. (8) [1/298-ఏకీభవితం]

'అబ్దుల్లాహ్ బిన్ మస్'ఊద్ (ర) కథనం: మీలో ఎవరూ నమా'జులోని ఏ భాగాన్ని షై'తాన్ కోసం

163) వివరణ-943: ప్రవక్త (స) సలామ్ పలికి నమా'జు ముగించి నపుడు తలకుడి, ఎడమ ప్రక్కలకు తిప్పినపుడు ప్రజలు ఆయన ముఖాన్ని స్పష్టంగా చూసుకునేవారు.

నిర్ధారించకూడదు. నమా'జు అయిన తర్వాత కేవలం కుడి వైపు నుండే తిరగటానికి ప్రాధాన్యత ఇవ్వ కూడదు. నేను ప్రవక్త (స)ను అధికంగా ఎడమ ప్రక్కకు తిరగటం కూడా చూశాను.[164] (బు'ఖారీ, ముస్లిమ్)

٩٤٧ – [ ٩ ] ( صحيح ) (٢٩٨/١)

وَعَنِ الْبَرَاءِ قَالَ: كُنَّا إِذَا صَلَّيْنَا خَلْفَ رَسُوْلَ اللهِ صلى الله عليه وسلم أَحْبَبْنَا أَنْ نَكُوْنَ عَنْ يَمِيْنِهِ يُقْبِلُ عَلَيْنَا بِوَجْهِهِ. قَالَ: فَسَمِعْتُهُ يَقُوْلُ: "رَبِّ قِنِيْ عَذَابَكَ يَوْمَ تَبْعَثُ - أَوْ تَجْمَعُ - عِبَادَكَ". رَوَاهُ مُسْلِمٌ.

947. (9) [1/298-దృఢం]

బరా' బిన్ 'ఆ'జిబ్ (ర) కథనం: మేము ప్రవక్త (స) వెనుక నమా'జు చదివితే, మేము ఆయనకు కుడివైపు ఉండాలని కోరుకునేవాళ్ళం. ఎందుకంటే నమా'జు తర్వాత ఆయన దృష్టి మాపై పడాలని. నేను ప్రవక్త (స)ను ఈ దు'ఆ పఠిస్తూ ఉండగా విన్నాను: "రబ్బి ఖినీ అజా'బక యౌమతబ్అసు' - అవ్ తజ్మ'ఉ – ఇబాదక." - 'ఓ మా ప్రభూ! నీవు అందరినీ తిరిగి లేపే లేదా ఒకచోట చేర్చే రోజు శిక్ష నుండి నన్ను కాపాడు.' (ముస్లిమ్)

٩٤٨ – [ ١٠ ] ( صحيح ) (٢٩٩/١)

وَعَنْ أُمِّ سَلَمَةَ قَالَتْ: إِنَّ النِّسَاءَ فِيْ عَهْدِ رَسُوْلِ اللهِ صلى الله عليه وسلم. كُنَّ إِذَا سَلَّمْنَ مِنَ الْمَكْتُوْبَةِ قُمْنَ وَثَبَتَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم. وَمَنْ صَلَّى مِنَ الرِّجَالِ مَا شَاءَ اللهُ فَإِذَا قَامَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم قَامَ الرِّجَالُ. رَوَاهُ الْبُخَارِيُّ وَ سَنَذْكُرُ حَدِيْثَ جَابِرِ بْنِ سَمُرَةَ فِيْ بَابِ الضَّحْكِ إِنْ شَاءَ اللهُ تَعَالَى.

948. (10) [1/299-దృఢం]

ఉమ్మె సలమహ్ (ర) కథనం: ప్రవక్త(స) కాలంలో ప్రవక్త (స) వెనుక నమా'జు చదివితే, నమా'జు పూర్తయిన వెంటనే లేచి ఇంటికి వెళ్ళిపోయేదాన్ని. ప్రవక్త (స) మరియు ఇతరులు తాము కోరినంతసేపు కూర్చొని ఉండేవారు. ప్రవక్త (స) నిలబడితే ఇతరులు కూడా నిలబడేవారు. (బు'ఖారీ)

## రెండవ విభాగం اَلْفَصْلُ الثَّانِيْ

٩٤٩ – [ ١١ ] ( صحيح ) (٢٩٩/١)

عَنْ مُعَاذِ بْنِ جَبَلٍ قَالَ: أَخَذَ بِيَدِيْ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم فَقَالَ: "إِنِّيْ لَأُحِبُّكَ يَا مُعَاذُ". فَقُلْتُ: وَأَنَا أُحِبُّكَ يَا رَسُوْلَ اللهِ. قَالَ: "فَلَا تَدَعْ أَنْ تَقُوْلَ فِيْ دُبُرِ كُلِّ صَلَاةٍ: "رَبِّ أَعِنِّيْ عَلَى ذِكْرِكَ وَشُكْرِكَ وَحُسْنِ عِبَادَتِكَ". رَوَاهُ أَحْمَدُ وَأَبُوْ دَاوُدَ وَالنَّسَائِيُّ. إِلَّا أَنَّ أَبَا دَاوُدَ لَمْ يَذْكُرْ: قَالَ مُعَاذٌ وَأَنَا أُحِبُّكَ.

949. (11) [1/299-దృఢం]

ము'ఆజ్' బిన్ జబల్ (ర) కథనం: ఒకరోజు ప్రవక్త (స) నా చేతిని తన చేతిలో తీసుకొని, 'ఓ ము'ఆజ్'! నేను నిన్ను ప్రేమిస్తున్నాను,' అని అన్నారు. దానికి నేను, 'ఓ ప్రవక్తా! నేను కూడా మిమ్మల్ని ప్రేమిస్తున్నాను,' అని అన్నాను. అప్పుడు ప్రవక్త (స), 'ఓ ము'ఆజ్'! నీవు ఈ దు'ఆను ఎల్లప్పుడూ నమా'జు తర్వాత పఠిస్తూ ఉండు, ఎన్నడూ వదలకు, "రబ్బి అ'ఇన్నీ అలా జి'క్రిక వషుక్రిక వ'హుస్ని 'ఇబాదతిక," - 'ఓ నా ప్రభూ! నిన్ను స్మరించటంలోనూ, నీకు కృతజ్ఞుడనై ఉండటంలో, నిన్ను ఉత్తమంగా ఆరాధించటంలోనూ నన్ను సహకరించు.' అంటే, 'నిన్ను స్మరించే, నీకు కృతజ్ఞత తెలిపే, ఆరాధించే భాగ్యం ప్రసాదించు' అని అర్థం. (అ'హ్మద్, అబూ దావూ'ద్, నసాయి')

కాని అబూదావూ'ద్లో 'వ అనా ఉహిబ్బుక' అనే పదాలు పేర్కొనబడలేదు.

٩٥٠ – [ ١٢ ] ( صحيح ) (٢٩٩/١)

وَعَنْ عَبْدِ اللهِ بْنِ مَسْعُوْدٍ قَالَ: إِنَّ رَسُوْلَ اللهِ صلى الله عليه وسلم كَانَ يُسَلِّمُ عَنْ يَمِيْنِهِ: "اَلسَّلَامُ عَلَيْكُمْ وَرَحْمَةُ اللهِ" حَتَّى يُرَى بَيَاضُ خَدِّهِ الْأَيْمَنِ وَعَنْ يَسَارِهِ: "اَلسَّلَامُ عَلَيْكُمْ وَرَحْمَةُ اللهِ" حَتَّى يَرَى بَيَاضُ خَدِّهِ الْأَيْسَرِ. رَوَاهُ أَبُوْ دَاوُدَ وَالنَّسَائِيُّ وَالتِّرْمِذِيُّ وَلَمْ يَذْكُرِ التِّرْمِذِيُّ حَتَّى يُرَى بَيَاضُ خَدِّهِ.

950. (12) [1/299-దృఢం]

'అబ్దుల్లాహ్ బిన్ మస్'ఊద్ (ర) కథనం: ప్రవక్త (స) కుడివైపు అస్సలాము 'అలైకుమ్ వ రహ్మతుల్లాహ్,' అని పలుకుతూ తన ముఖాన్ని కుడివైపు త్రిప్పేవారు.

---

164) వివరణ-946: నమా'జు ముగిసిన అంటే సలామ్ పలికిన తర్వాత ముసల్లాపై ప్రవక్త (స) ఒక్కోసారి కుడివైపు నుండి, ఒక్కోసారి ఎడమవైపు నుండి తిరిగి ప్రజల ముందు కూర్చునే వారు. అంటే కుడివైపు వెళ్ళాలని ఉంటే కుడివైపు తిరిగేవారు, ఎడమవైపు వెళ్ళాలని ఉంటే ఎడమవైపు తిరిగేవారు. ఎల్లప్పుడూ ఒకేవైపు తిరిగి కూర్చునేవారుకారు. ఒకవేళ ఎవరైనా ఒకేవైపు నుండి తిరిగి కూర్చోవటాన్ని అలవాటుగా చేసుకుంటే, అటువంటి వ్యక్తి ప్రవక్త సాంప్రదాయాన్ని తిరస్కరించి, షై'తాన్ను అనుసరించినట్టే.

ముఖంపై గల తెలుపుదనం కనిపించేది. ఇంకా ఎడమవైపు ముఖం త్రిప్పుతూ అస్సలాము 'అలైకుమ్ వ రహ్మతుల్లాహ్ పలికే వారు. ఎడమ వైపు ఉన్న వారికి కూడా ముఖంపై గల తెలుపు కనబడేది. (అబూదా వూ'ద్, తిర్మిజి', నసాయి')

అయితే తిర్మిజీ'లో, ''హత్తా యురా' బయా'దు ఖద్దీహి' అనే పదాలు లేవు.

٩٥١ – [ ١٣ ] ( صحيح ) (٣٠٠/١)

وَرَوَاهُ ابْنُ مَاجَهْ عَنْ عَمَّارِ بْنِ يَاسِرٍ.

951. (13) [1/300-దృఢం]

ఇబ్నె మాజహ్ ఈ 'హదీసు'ను 'అమ్మార్ బిన్ యాసిర్ ద్వారా ఉల్లేఖించారు.

٩٥٢ – [ ١٤ ] ( صحيح ) (٣٠٠/١)

وَعَنْ عَبْدِ اللهِ بْنِ مَسْعُوْدٍ قَالَ: كَانَ أَكْثَرُ انْصِرَافِ النَّبِيِّ صلى الله عليه وسلم مِنْ صَلَاتِهِ إِلَى شِقِّهِ الْأَيْسَرِ إِلَى حُجْرَتِهِ. رَوَاهُ فِيْ شَرْحِ السُّنَّةِ .

952. (14) [1/300-దృఢం]

'అబ్దుల్లాహ్ బిన్ మస్'ఊద్ (ర) కథనం: ప్రవక్త (స) నమా'జు తర్వాత అధికంగా ఎడమవైపు తిరిగేవారు. ఎందు కంటే ఆయన గది ఎడమవైపు ఉండేది. (షర్ హుస్సున్నహ్)

٩٥٣ – [ ١٥ ] ( صحيح ) (٣٠٠/١)

وَعَنْ عَطَاءٍ الْخُرَاسَانِيِّ عَنِ الْمُغِيْرَةِ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "لَا يُصَلِّي الْإِمَامُ فِي الْمَوْضِعِ الَّذِيْ صَلَّى فِيْهِ حَتَّى يَتَحَوَّلَ". رَوَاهُ أَبُوْ دَاوُدَ وَقَالَ عَطَاءُ الْخُرَسَانِيُّ لَمْ يُدْرِكِ الْمُغِيْرَةَ .

953. (15) [1/300-దృఢం]

'అ'తా' అల్-'ఖురాసానీ, ము'గైరహ్ ద్వారా కథనం: ప్రవక్త (స) ప్రవచనం, 'ఇమాము ఇప్పుడిప్పుడే నమా'జు చదివిన చోట నమా'జు చదవరాదు. ఆ స్థలానికి కుడి ప్రక్కగాని, ఎడమ ప్రక్కగాని, ముందు గాని, వెనుకగాని జరగాలి.' [165] (అబూ దావూ'ద్)

అయితే, అబూదావూ'ద్ 'అ'తా 'ఖురాసానీ ము'గీరను కలవలేదని పేర్కొన్నారు.

٩٥٤ – [ ١٦ ] ( صحيح ) (٣٠٠/١)

وَعَنْ أَنَسٍ: أَنَّ النَّبِيَّ صلى الله عليه وسلم حَضَّهُمْ عَلَى الصَّلَاةِ وَنَهَاهُمْ أَنْ يَنْصَرِفُوْا قَبْلَ انْصِرَافِهِ مِنَ الصَّلَاةِ. رَوَاهُ أَبُوْ دَاوُدَ.

954. (16) [1/300-దృఢం]

అనస్ (ర) కథనం: ప్రవక్త (స) అనుచరులను నమా'జు చదవటం పట్ల ప్రోత్సహించేవారు. ఇంకా ఇమాము ముగించక ముందు నమా'జు ముగించరాదని వారించే వారు.[166] (అబూ దావూ'ద్)

## మూడవ విభాగం اَلْفَصْلُ الثَّالِثُ

٩٥٥ – [ ١٧ ] ( ضعيف ) (٣٠١/١)

وَعَنْ شَدَّادِ بْنِ أَوْسٍ قَالَ: كَانَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم يَقُوْلُ فِيْ صَلَاتِهِ: "اَللَّهُمَّ إِنِّيْ أَسْأَلُكَ الثَّبَاتَ فِي الْأَمْرِ وَالْعَزِيْمَةَ عَلَى الرُّشْدِ وَأَسْأَلُكَ شُكْرَ نِعْمَتِكَ وَحُسْنَ عِبَادَتِكَ وَأَسْأَلُكَ قَلْبًا سَلِيْمًا وَلِسَانًا صَادِقًا .وَأَسْأَلُكَ مِنْ خَيْرِ مَا تَعْلَمُ وَأَعُوْذُ بِكَ مِنْ شَرِّ مَا تَعْلَمُ وَأَسْتَغْفِرُكَ لِمَا تَعْلَمُ". رَوَاهُ النَّسَائِيُّ وَرَوَى أَحْمَدُ نَحْوَهُ .

955. (17) [1/301-బలహీనం]

షద్దాద్ బిన్ ఓస్ (ర) కథనం: ప్రవక్త (స) నమా'జులో ఈ దు'ఆను చదివేవారు. "అల్లాహుమ్మ ఇన్నీ అస్ అలుకస్స'బాత ఫిల్ అమ్రి, వల్ అ'జీమత అలా ర్రుష్ ది, వఅస్అలుక షుక్ర ని'అమతిక, వ'హుస్న 'ఇబాదతిక, వ అస్అలుక ఖల్బన్ సలీమన్, వ లిసానన్ సాదిఖన్. వఅస్అలుక మిన్ ఖైరి మాత'అలము. వ అ'ఊజు'బిక మిన్ షర్రిమా త'అలము, వ అస్త'గ్ఫిరుక లిమా త'అలము." - 'ఓ అల్లాహ్! నిన్ను ధార్మిక విషయాల్లో స్థిరత్వాన్ని రుజుమార్గంపై దృఢత్వాన్ని అర్థిస్తున్నాను. ఇంకా నీ అనుగ్రహాల పట్ల కృతజ్ఞతను, నిన్ను చిత్త శుద్ధితో ఆరాధించే భాగ్యాన్ని అర్థిస్తున్నాను. ఇంకా పరిశు ద్ధమైన హృదయాన్ని, సత్యం పలికే నోటిని అర్థిస్తున్నాను. ఇంకా నీకు తెలిసిన మేలును అర్థిస్తున్నాను. ఇంకా నీకు తెలిసిన చెడునుండి శరణు

---

165) వివరణ-953: అంటే విధి నమా'జు చదివిన చోట సున్నతు నమా'జు చదవకూడదు.కొంత అటూఇటూ జరిగి చదవాలి. స్థలం మార్చు కోవాలి. ఈ రెండు స్థానాలు తీర్పు దినం నాడు సాక్ష్యం పలుకుతాయి. ఇలా చేయడం అభిలషణీయం. విధి కాదు.

166) వివరణ-954: అంటే ప్రవక్త (స) తన అనుచరులకు నమా'జు సామూహికంగా చదవాలని, ఇమాము కంటే ముందు లేచి వెళ్ళరాదని, నమా'జులో ఇమాము కంటే ముందు ఏదీ చేయరాదని బోధించేవారు. ఎందుకంటే ఇమామును అనుసరించటం తప్పనిసరి.

అలైకుమ్ వ ర'హ్మతుల్లాహి వ బరకాతుహ్,'' అని అంటే మేము కూడా అతనికి సమా ధానంగా, ''అస్సలాము అలైకుమ్ వ ర'హ్మతుల్లాహ్,'' అని పలకాలని ఆదేశించారు. ఇంకా మేము పరస్పరం ప్రేమిం చాలని, కలుసుకున్నప్పుడు కూడా సలామ్ చేసుకోవాలని ఆదేశించారు. (అబూ దావూ'ద్)

=====

## ١٨ - باب الذكر بعد الصلاة

## 18. నమా'జు తర్వాత దు'ఆలు

సలామ్ పలికి నమా'జు ముగించిన తర్వాత, ఈ క్రమంలో దు'ఆలను పఠించాలి. ఒకసారి 'అల్లాహు అక్బర్' మరియు 3 సార్లు 'అస్తగ్ఫిరుల్లాహ్' మరియు 33 సార్లు 'అల్‌హమ్‌దులిల్లాహ్' 33 సార్లు 'సుబ్ హానల్లాహ్' 33 సార్లు 'అల్లాహు అక్బర్', ఒకసారి, ''లా ఇలాహ ఇల్లల్లాహు వ'హ్‌దహు, లా షరీకలహు లహుల్ ముల్కు, వలహుల్ 'హమ్‌దు, వహువ అలాకుల్లి షైయిన్ ఖదీర్.''

ఆ తరువాత సూరహ్ ఇ'ఖ్‌లాస్ (112), సూరహ్ ఫలఖ్ (113), సూరహ్ నాస్ (114) పఠించాలి.

### మొదటి విభాగం اَلْفَصْلُ الْأَوَّلُ

٩٥٩ - [ ١ ] ( متفق عليه ) (٣٠٣/١)

عَنِ ابْنِ عَبَّاسٍ رَضِيَ اللهُ عَنْهُمَا قَالَ: كُنْتُ أَعْرِفُ أَنْقِضَاءُ صَلَاةِ رَسُوْلِ اللهِ صلى الله عليه وسلم بِالتَّكْبِيْرِ.

959. (1) [1/303-ఏకీభవితం]

ఇబ్నె 'అబ్బాస్ (ర) కథనం: ప్రవక్త (స) నమా'జు పూర్తయ్యిందని నేను అల్లాహు అక్బర్ ద్వారా తెలుసుకునే వాడ్ని. అంటే సలామ్ పలికిన తర్వాత ప్రవక్త (స) బిగ్గరగా అల్లాహు అక్బర్ అని పలుకుతారు, ముఖ్తదీలు కూడా బిగ్గరగా పలుకుతారు. అప్పుడు నేను నమా'జ్ పూర్తయ్యిందని తెలుసు కునేవాడిని.[168] (బు'ఖారీ, ముస్లిమ్)

٩٦٠ - [ ٢ ] ( صحيح ) (٣٠٣/١)

وَعَنْ عَائِشَةَ رَضِيَ اللهُ عَنْهَا قَالَتْ: كَانَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم إِذَا سَلَّمَ لَمْ يَقْعُدْ إِلَّا مِقْدَارَ مَا يَقُوْلُ: "اَللّٰهُمَّ أَنْتَ السَّلَامُ وَمِنْكَ السَّلَامُ تَبَارَكْتَ يَا ذَا الْجَلَالِ وَالْإِكْرَامِ". رَوَاهُ مُسْلِمٌ.

168) వివరణ-959: ఈ 'హదీసు' ద్వారా దైవస్మరణ బిగ్గరగా చేయడం ప్రవక్త (స) సాంప్రదాయం అని తెలి సింది. బయట నుండి తక్‌బీర్లద్వారా నమా'జు ముగిసిందని తెలుసుకునే వారు.

కోరుతున్నాను. ఇంకా నీకు తెలిసిన పాపాలకు నేను క్షమాపణ కోరుతున్నాను.' (నసాయి', అ'హ్మద్)

٩٥٦ - [ ١٨ ] ( صحيح ) (٣٠١/١)

وَعَنْ جَابِرٍ قَالَ: كَانَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم يَقُوْلُ فِيْ صَلَاتِهِ بَعْدَ التَّشَهُّدِ: "أَحْسَنُ الْكَلَامِ كَلَامُ اللهِ وَأَحْسَنُ الْهَدْيِ هَدْيُ مُحَمَّدٍ". رَوَاهُ النَّسَائِيُّ .

956. (18) [1/301-దృఢం]

జాబిర్ (ర) కథనం: ప్రవక్త (స) తన నమా'జులో అత్త'హియ్యాతు తర్వాత ఈ దు'ఆను పఠించే వారు. ''అహ్ సనుల్ కలామి కలాముల్లాహి, వ అ'హ్‌సనుల్ హద్‌యి హద్‌యు ము'హమ్మదిన్ సల్లల్లాహు అలైహి వసల్లమ్.'' -'అన్నిటి కంటే గొప్పది దైవగ్రంథం(అల్లాహ్ ప్రవచనం), అన్నిటి కంటే ఉత్తమమైనది ప్రవక్త (స) పద్ధతి.' (నసాయి')

٩٥٧ - [ ١٩ ] ( ضعيف ) (٣٠٢/١)

وَعَنْ عَائِشَةَ رَضِيَ اللهُ عَنْهَا قَالَتْ: كَانَ رَسُوْلُ اللهِ صلى يُسَلِّمُ فِيْ الصَّلَاةِ تَسْلِيْمَةً تِلْقَاءَ وَجْهِهِ ثُمَّ تَمِيْلُ إِلَى الشِّقِّ الْأَيْمَنِ شَيْئًا. رَوَاهُ التِّرْمِذِيُّ .

957. (19) [1/302-బలహీనం]

'ఆయి'షహ్ (ర) కథనం: ప్రవక్త (స) నమా'జులో తన ముఖం ముందు ఒక సలామ్ పలికి, ఆ తరువాత కుడి వైపు కొంత వంగేవారు.[167] (తిర్మిజి')

٩٥٨ - [ ٢٠ ] ( ضعيف ) (٣٠٢/١)

وَعَنْ سَمُرَةَ قَالَ: أَمَرَنَا رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم أَنْ نَرُدَّ عَلَى الْإِمَامِ وَنَتَحَابَّ وَأَنْ يُسَلِّمَ بَعْضُنَا عَلَى بَعْضٍ. رَوَاهُ أَبُوْ دَاوُدَ .

958. (20) [1/302-బలహీనం]

సముర‌హ్ (ర) కథనం: ప్రవక్త (స) మాకు ఇమాము యొక్క సలామ్‌కు ప్రతి సలామ్ ఇవ్వాలని ఆదేశించారు. అంటే ఇమాము, ''అస్సలాము

167) వివరణ-957: ధార్మిక పండితులు రెండువైపుల సలామ్ పలకడం సాంప్రదాయమని అభిప్రాయపడు తున్నారు. ఈ హదీసు ఇస్లామ్ ప్రారంభ కాలాన్ని సూచిస్తుంది. అంటే ఇస్లామ్ ప్రారంభంలో ఒక సలామ్ మాత్రమే ఉండేది. తరువాత ఇది రద్దయిపోయింది. ఇంతకు ముందు పేర్కొన్న హదీసుల్లో ప్రవక్త (స) రెండు వైపుల తిరిగి సలామ్ చేసేవారని తెలిసింది. ప్రవక్త(స) ముఖం స్పష్టంగా కనబడినంతగా తల త్రిప్పేవారు.